

ఇష్ట

ఆలోచిస్తూ కూర్చున్న అరుణ స్మృతిపథంలో అక్కయ్య, సుగుణ లీలగా కనిపించారు. 'వాళ్లు ఎంత మారి పోయారు!' అనుకుంది తను. మరితనో ..

శ్రీగంధాల సుగంధాలు....

పట్టు చీరెల రెపరెపలు....

గాజుల గలగల ధ్వనులు..

మెత్తని కాలిబొట్ల చిరునవ్వులు....

కలకంఠుల కలకల స్వనాలు.

కంచెట్లో అన్నం అలాగే ఆపేసి అరుణ తలెత్తి చూసింది

కమల సావిత్రి సుందరి, కల్యాణి విజయ, శ్యామల, కోమలి, కాంత ...

"ఏమిటేవ్ అరుణా—ఇంకా ఇలాగే వున్నావ్?"

"పేరంటంమాట మరిచావా యేమిటి?"

ఈ కత్తిపీటలు కాకరకాయలు ఎప్పటికి కథ తీరేనే నా చిట్టితల్లి?"

నీ స్నానం, నీ ముస్తాబు ఇంక ముగిసేదెప్పుడే ముద్దు చెల్లీ?'

ప్రశ్నమీద ప్రశ్న కురుస్తున్నది వాళ్ళందరి మొహాలవంకా ఒక్కసారిచూసి అదోలా ఒక్క చిరునవ్వు నవ్వి అన్నది అరుణ "ఇవ్వాళ నే రావటం లేదు సావిత్రీ'

అదేమిటే? వల్లకాదు'—అచ్చెరంగా చెప్పింది సావిత్రి

ఈ పనులు కాలేదనా?"— కోపనగా సుందరి కళ్ళు తిప్పింది.

మేము కూడా తలా ఒక పని చేస్తాం'— తీరె నవరించేసింది కమల.

ఈ కాకర కాయలు కూరకా? కావ కాయ లకా? ముక్కలు తరగమంటావా?, పొట్టచీల్చి ఉప్పూ, కారం దట్టించమంటావా?"—గోడ కానించిఉన్న పీట వాల్చుకు కూర్చుని సిద్ధమయింది శ్యామల

కుంపటిమీది అన్నపు గిన్నె క్రిందకుదించి అన్నది అరుణ "మీరంతా క్షమించాలి'



యుద్ధాలు

ఉక్కరాజు సరోజిని

అందరూ ఒక్కసారి నోళ్ళు తెరిచి చెవులు రిక్కించారు

ఈ ఒక్క రోజుకూ—"

కారణం?"

'ఉందిగా

'చెప్పకూడదూ?

మేం వినకూడదా?

'కాంతం ఎంత నొచ్చుకుంటుందో తెలుసా?"

'నువ్వురాకపోతే మేం కూడా వెళ్ళం

'ఇంకో నిమిషంవుంటే—కాంతం అమాంతం బయలుదేరివస్తుంది

మా తల్లివికదూ మీరు వెళ్ళండి.. "

సావిత్రి గడ్డం పట్టుకుంది అరుణ

తల్లీ లేదూ జాబిల్లీ లేదూ నువ్వు బయలు దేరడమే అవశ్యకర్తవ్యం సావిత్రి శాసించింది.

గుప్పెడు బొగ్గు బతీసి కుంపట్లోవేస్తూ 'ఇవ్వాల్టికి నన్ను క్షమిస్తే—మీ కాళ్ళు పట్టు కుంటాను —ప్రార్థనా పూర్వకంగా అన్నది అరుణ

కాళ్ళు పట్టుకున్నా కంఠం పట్టుకున్నా కదిలేదిలేదు అని చాప పరిచింది శ్యామల డిప్యూటీ లీడరు అందరూ కూర్చున్నారు అక్కడే పేరంటం లా

ఇవి చేతులుకావు యివ్వాల్టికి తప్పదు' అరుణ ముందుకు అడుగువేసి శ్యామల దగ్గరకు వచ్చి చేతులు పట్టుకుంది

ఛీ ఛీ—ఏమిటే అరుణా ఆ మసిచేతులతో పొమ్మనలేక పొగపెట్టినట్లు— చేతులమీద ముద్రలు పడ్డ మసిని చూస్తూ మొహం ముడుచుకుంది శ్యామల

ప్చ్ ప్చ్ మరిచిపోయినావే శ్యామలా ' అంటూ బకెట్ తో నీళ్ళు తెచ్చింది అరుణ

ఆ బక్కెట్లోనే చేతులు కడుక్కొని తన సెంటు పూసిన రుమాలకు ఎక్కడ వాసన తరుగు

(44 వ పేజీ చూడండి)

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేవాళ్ళకు పోస్టల్ ట్యూషన్‌ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటురిజిస్టర్డుకాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి

Indian Homoeopathic College (APW) Jullundur City

ఉచితము



మూజాల్ కళా తైలం నం. 555 క్రమంతప్పకుండ వాడితే మీతల వెంట్రుకలు నల్లబడి దట్టంగా పెరుగును. బట్టతలరానీయక మీ వెంట్రుకలను అందంగాను, నల్లగాను పెంచును అదిమెదడునకు, కండ్లకు చల్లదనం కలిగించును ఖరీదు రు 2–50, పోస్టేజి రు 1–50 3 బుడ్లు పూర్తి కోర్సు రు 7 లు ఈ నూనెను వ్యాపింపచేయుటకు అందం, మన్నికగల ఒక బొమ్మగడియారం, ఒక రోల్డు గోల్డు ఉంగరం ఒకసీసాతోను, 3 సీసాలతో 4 వాచీలు, 4 ఉంగరములున్నూ ఉచితంగా ఇస్తాం. మీఅడ్రసు ఇంగ్లీషులో విడిఅక్షరములలో వ్రాయండి

SANYASI PHARMACY (A P W)
Faridabad (Near Delhi)

కృష్ణాలేబరేటరీ బెజవాడ

ఇష్టా యిష్టాలు

(17వ పేజీ తరువాయి)

తుండో'నని అరుణ తెచ్చియిచ్చిన తువ్వాలతో చేతులు తుడుచుకుని అంది "పోనీ, ఆ కారణమనే అమృతబిందువునయినా మా చెవిన పడేస్తే— మా సంతోషానికి సరిహద్దులు వెతుక్కుంటూ వెళ్ళిపోతాంకదా?"

"చెప్పక తప్పదా?"

"ఊరించి చంపకే "

"అంత గొప్పదేమీ కాదులే"

"వెళ్దాంరండే, పాపం అక్కడ కాంతం తహతహ లాడుతూంటుంది" కోమలికి కోపంవచ్చింది.

"ఏమే అరుణా—వెళ్ళమంటావా?" సావిత్రి అడిగింది అరుణ కళ్ళల్లోకి చూస్తూ

పకపక ధ్వనులతో యిల్లు మారుమ్రోగింది

"నాటకాలంటే నీకేమంత యిష్టంలేదుగా " విజయ క్రాస్ చేసింది

"ఏమిటో యివ్వాళ అంత మంచి నాటకం " సందేహం వెలిబుచ్చింది కల్యాణి

"ఒహో యివ్వాళ "లక్ష్మీ"లో ఉషాపరిణయం కూచిపూడి వాళ్ళది" అరుణకు బదులు శాంత జవాబు చెప్పింది

"దానికేనా, సావిత్రి కనుబొమలు ప్రశ్నించినయ్

అరుణ అవునన్నట్లు తలూపింది

ముక్కుమీద వేలేసుకుంది సావిత్రి, "పౌరాణిక నాటకాలంటే నీవు పూర్తి వ్యతిరేకంకదే ఏమిటే యివ్వాళ విశేషం "

"అందులో ఉష పాత్రచూసి తీరవలసిందేట"

"బేష్ యింతవరకు నువ్వు మొగవాడు ఆడవేషం వేయడమంత అసహ్యం మరేమీలేదనీ ఆడదానికి అంతకంటే అవమానంలేదని వాదిస్తావ్ కదా . ఇవ్వాళ అద్భుతంగా ఉన్నదేమే నీ ధోరణి"

"అదే విచిత్రం యివ్వాళ చూద్దామని ఉంది గాని—యిక చంపక నువ్వు సాగవే " సావిత్రి రెండు బుజాలూ పట్టుకు వెనక్కు త్రిప్పింది

"పదండర్రా వెళ్దాం" సావిత్రికి ముందుకు సాగక తప్పిందికాదు

ఇల్లు జడివాన కురిసి వెలిసినట్లు నిశ్శబ్దమయింది

"హమ్మయ్య" అనుకుని ఒక్క సుదీర్ఘమయిన నిశ్వాసంవదిలి అనుకుంది అరుణ

"జగన్నాథ రథం ఎలాగయితేనేం కదిలిందమ్మా"

అంతలో గడియారం అయిదు కొట్టింది

గబగబా కాకరకాయలు కారపకాయలు చేసింది అవంటే చంద్రానికి ఎనలేని యిష్టం పెళ్ళికాక ముందు కాకరకాయలంటే అరుణ దృష్టిలో విషతుల్యం తమాషా — యిప్పుడు అమృత సమానం కాకపోయినా—రుచిగానే ఉంటున్నయ్ అరుణక్కూడా

పూర్వం ఉల్లిపాయ వాసన తగిలితేనే వాంతులు చేసుకునే అరుణ ఉల్లిపాయ ముక్కలువేసి పప్పు పులుసుపెట్టి—టైం చూసేటప్పటికి అయిదూ ముప్పావయింది ఇక టిఫిన్ చేయడానికి టైం చాల దనుకుని ప్రక్కయింటివాళ్ళ పదేళ్ళ శంకరాన్ని హోటల్‌కు పంపించింది. ఒక కుంపటి ఆర్పేసి, రెండో కుంపట్లో కాఫీకి యిన్ని నీళ్ళు పడేసి—స్నానానికి వెళ్ళింది అరుణ

స్నానంచేసి వచ్చేటప్పటికి నీళ్ళు కాగినయ్ కాఫీ కలిపి ఫ్లాస్కులో పోసింది శంకరం పెసరట్లల్లో ఉప్మా వేయించుకుని పార్సిల్ చేయించుకు వచ్చాడు

పొట్లమూ, చిల్లర డబ్బులు యిస్తున్న శంకరంకు "ఇదిగో యీ బేడాపెట్టి నువ్వు ఏమయినా కొనుక్కో శంకరం—" అని అరుణ యివ్వబోయే లోపల "నాకొద్దు అక్కా" అంటూ తుర్రున పారిపోయాడు శంకరం

గడియారం ఆరు కొట్టింది

గబగబా పొట్లం అలమారులోపెట్టి చిల్లర డబ్బులు పెట్టెలో పడేసి టాయిలెట్ కుపక్రమించింది

చంద్రంవస్తే ఆలస్యమయిందంటాడేమోనని త్వరత్వరగా ముస్తాబయింది అరుణ

నిలువుటద్దంముందు నుంచుని పూలు సవరించుకుంటున్న అరుణ సుపరిచితమయిన బూట్ల చప్పుడుకు వెనక్కు తిరిగింది

గడపలోకి వచ్చిన చంద్రం గడపలోనే ఆగిపోయి అరుణనీ, అరుణ ముస్తాబునీ తదేకంగా చూస్తున్నాడు వివాహంఅయి నాలుగు నెలలయినా ఎప్పటికప్పుడు యిట్లాగే కొత్తగా చూస్తాడు అరుణను, అరుణక్కూడా ఆ చూపులు ఎప్పటికప్పుడు నూతనోత్సాహాన్ని కలిగిస్తూ ఉంటాయి అరుణ లోపలకువెళ్ళి మరుక్షణంలో టిఫిన్‌తో తయారయింది

"త్వరగారండి టైం అవుతోంది" ప్లేటు టేబుల్‌మీద ఉంచుతూ అన్నది అరుణ

"దేనికి?" సందేహంగా అరుణ కళ్ళల్లోకి చూశాడు

"ఏడు గంటలకు నాటకం రెడీగా ఉండమన్నారుగా "

"ఒహో ఉషాపరిణయమా నువ్వు నిజమేననుకున్నావా?"

అరుణ కంటి రెప్పలు రెపరెప కొట్టుకున్నయ్

"అలా అంటే నువ్వు వంటా—వార్పూ పూర్తిచేసి ముస్తాబై ఉంటావ్‌కదా తీరిగ్గా కబుర్లాడుకోవచ్చని చెప్పాను" అంటూ బూట్లు విప్పేశాడు

అరుణ రోజా చూసే చంద్రం వంకులు తిరిగిన నల్లని జుట్టును ఆశ్చర్యంగా చూస్తూ నిల్చుంది

"పోనీ వెళ్దామంటావా?" టై విప్పి వంకికి తగిలిస్తూ అడిగాడు

"మీ యిష్టం" అరుణ నిర్లిప్తంగా అంది

చంద్రం బల్లముందు కుర్చీలో కూర్చుని టిఫిన్‌ప్లేటు ముందుకు లాక్కున్నాడు

"నాకేమీ యిష్టంలేదు కాని నువ్వు వెళ్దామంటే మాత్రం నాకేమీ అభ్యంతరంలేదు"

"అహహ నాకూ యేమీ యిష్టంలేదు. మీరు వెళ్దామంటే తయారయినాను"

కొన్ని క్షణాలు మౌనంగా దొర్లిపోయినాయ్.

టిఫిన్ ప్లేటు అవతలకుతోసి కాఫీ అందుకుంటూ చంద్రం అన్నాడు "నీతో సరదాగా కబుర్లు చెప్పుకోవడంకంటే నాకు మరేమీ యిష్టం లేదు"

ఆ మాటల్లోని మాధుర్యానికి అరుణ ఆరంత

అయిపోయి ఖాళీ అయిన కాఫీ గ్లాసును మళ్ళీ నింపే సింది

అరుణ ఆకర్ణాంత నేత్రాల్లోని అపూర్వమయిన కాంతి పుంజాన్ని, ఆ అధరోష్ఠాంచాలలపై తారాడే హాస వికాసాన్నిచూసి చంద్రం ముగ్ధుడై రెండు గుక్కల్లో గ్లాసు ఖాళీచేసివేశాడు

అరుణ కూడా టిఫిన్ కాఫీ పూర్తి చేసింది

ఇద్దరూ కలిసి డాబామీదకు వెళ్ళారు చల్లగాలి కోసం కబుర్లలో చెప్పింది అరుణ తనకేన్నిలయిన పేరంటం ప్రోగ్రాం గురించి ఇద్దరూ కాసేపు మనసారా నవ్వుకున్నారు.

చంద్రం నవ్వు ముఖంచూసి అరుణ అనుకుంది "నేనెంతో పుణ్యం చేసుకున్నాను"

అరుణ హాస సౌందర్యాన్నిచూసి చంద్రం అను కున్నాడు "నేనెంతో అదృష్టవంతుడిని"

నవ్వు ఆపుకుని "నామాటమీద ఆమాత్రం భక్తి శ్రద్ధలుంచినందుకు కృతజ్ఞుణ్ణి" అన్నాడు చంద్రం సిగరెట్ వెలిగించుకుంటూ

"చంద్రం చంద్రం"

క్రిందినుండి కేక చలపతి పిలుస్తున్నాడు

ఆ గొంతు వినేటప్పటికి అరుణ గుండె కలుక్కు మంది

"వస్తున్నా"నంటూ చంద్రం గబగబా క్రిందికి పోయాడు

అరుణ దృష్టిలో చలపతిరావు రాహువూ, వర సింహారావు కేతువూ చంద్రాన్ని ఒక్క నిముషం అరుణతో ఉండనియ్యరు

మెట్లపై అడుగుల చప్పుడు వినిపించింది

"హమ్మయ్య యివ్వాళ ఎట్లాగో త్వరగా వదిలాడు—ఏ దేవతో కరుణించింది" అనుకుని కళ్ళుమూసుకుని ఆకాశంలోకి చేతులు జోడించింది

"అరుణా!" చివర మెట్టుమీదనే ఆగిపోయాడు చంద్రం

"ఒక్కగంటలో వచ్చేస్తా?"

ఏమ్మాటాడాలో తోచక నిశ్చేష్ట అయింది అరుణ

"అవసరమయిన పని "

"త్వరగా వచ్చేయండి" మరేమంటుంది?

"తప్పకుండా నువ్వు భోజనం చేసేయ్ ఆలస్య మయినా యిబ్బంది ఉండదు అరుణ సమాధానా నికి ఎదురు చూడకుండా గబగబా క్రిందికి పోయాడు చంద్రం

"భోజనంకోసం ఎవరు వాచి కూర్చున్నారు " అరుణ అరుణారుణ అధరాలుదాటి వచ్చిన ఆ అస్పష్టాక్షరాలు వింటున్నట్లుగా కుండీల్లోని క్రోటన్సు మొక్కలు చిన్నగా కదిలినయ్

అరుణ లేతహృదయాన్ని యేవేవో ప్రశ్నలు సందేహాలు కలవరపరిచినయ్

"ఏమిటీ చంద్రం మనస్తత్వం?"

"తనను ప్రేమించడంలేదా?"

"తన ప్రేమలో బలం కొరవడిందా?"

"తను చంద్రాన్ని ఎందుకు బంధించలేక పోతూంది?"

వాలుకుర్చీలో వెనక్కు వాలిపోయింది అరుణ పోయిన క్షణంవరకూ ఉన్న తన హృదయం లాగా ఆకాశం నిర్మలంగా ఉంది తన కోరికల్లాగా నక్షత్రాలు మిలమిలా మెరుస్తున్నాయ్ తన సందేహాల్లాగా అక్కడక్కడ నల్లని మబ్బు తునకలు తారాడుతున్నాయ్ చంద్రుడు తన్నుచూసి ఫక్కున నవ్వుతున్నాడు. పాల వెన్నెల కురుస్తూంది నైట్ క్వీన్‌ను స్పృశించిన గాలి తెమ్మెరలు సౌరభాలను మోసుకొస్తున్నాయ్

ప్రియునికోసం అలంకరించుకున్న సుందరిలాగా నిశాకన్య ముగ్ధ మోహనంగాఉంది

అరుణ మనసు మాత్రం వికలమయిపోయింది

చూస్తూండగానే ఆకాశం కారు మేఘాలతో నిండి పోయింది క్షణాల్లో కుంభవృష్టి కుమ్మరించింది

చంద్రం తడిసి ముద్దయిపోయి యింటికి వచ్చాడు "అరుణా—అరుణా!" తలుపు బాదు తున్నాడు తనకు వినిపించినా కోపంతో తలుపు తీసే ప్రయత్నమయినా చేయలేదు

"తడిసిపోతున్నా అరుణా! "

తనుమాత్రం యిందాకటినుండి దుఃఖంలో తడిసి పోలేదూ—?

కొడుకు స్కూలులో ఆటల పోటీలు చూసి వచ్చేడు చివరి సందేహం తీరక కొడుకు: నాన్నా! మరి 'లాంగ్ జంప్'కి అంతఎత్తు పెట్టేరేం?

తండ్రి: ఆ పాటి తెలియదట్రా! అంతఎత్తు గెంతలేడని అంతదూరం పెట్టేరు.

జి. శాంత (ఖరగ్‌పూర్)

"తలుపుతీయి అరుణా "

తన హృదయంలో తలుపులు నిర్దాక్షిణ్యంగా మూసివేయలేదూ—? తలుపులు బాదుతున్నాడు విరామం లేకుండా విసిగిపోయి తను తలుపులు తీసింది

ఒక్క ఉదుటున లోపలికివచ్చి మంచున్నాడు. తలమీదనుండి నీరు ధారలుగా కారుతూంది

తన కళ్ళలోకిచూసి నవ్వుతున్నాడు

తను అసహ్యంగా తలను ప్రక్కకు తిప్పుకుంది

"అరుణా! "

క్షణం నిశ్చలంగా చూసింది

నీటి ధారల వెనుకగా ఆ విశాలమయిన నేత్రాల్లో దైన్యం, ప్రేమ, పశ్చాత్తాపం గజగజా వణుకు తున్నాడు ఆపాదమస్తకం

తన హృదయం కదిలింది

గబగబా లోపలికివెళ్ళి దోవతులు తెచ్చియిస్తూ "ముందు ఆ తడిగుడ్డలు విప్పండి" ఆజ్ఞాపించింది

"ఇక ఆ కుర్చీలో కూర్చోండి"

బుద్ధిమంతుడిలా చెప్పినపని చేశాడు చంద్రం టవల్ తీసుకు తనే శుభ్రంగా తలంతా తుడిచింది.

"మీరే తుడుచుకోండి, నా కెందుకీ శ్రమ?" ఏదో జ్ఞాపకం వచ్చినట్లు టవల్‌మీద పడేసి అడుగు ముందుకు వేసింది

తన చేతిని మరో చెయ్యి బలంగా పట్టు కుంది

తను వెనక్కు చూసింది

చంద్రం నవ్వుతున్నాడు నవ్వుగా, పెదాలు దాటకుండా

క్షణంచూసి మరలని చూపులను మరల్చుకుని కిటికీలోగుండా బయట కురిసే వర్షధారలను చూస్తూ ఎందుకు వచ్చారు యింత వర్షంలో? ఆ చలపతితోనే ఎక్కడో ఒకచోట ఉండలేక పోయారూ!" నిర్లిప్తంగా అంది

చంద్రం పెదవులపై, కళ్ళల్లో అదే నవ్వు, నిష్కల్మమయిన నవ్వు

"చెప్పరేం?"

"నీకోసం "

"నిర్దాక్షిణ్యంగా, ఏకాంతంగా నన్ను వదిలి వెళ్ళిపోయింది నా కోసమేనా?"

"నేను పుట్టింది, బ్రతుకుతున్నది నీ కోసం కాదూ?" అంటూ తన పిడికిలిలో బిగించుకున్న చేతిని మరికొంచెం బలంగా లాక్కున్నాడు. తను వెళ్ళి చంద్రం ఒళ్ళో అసహాయంగా వాలిపోయింది

"ఆ దొంగ మాటలే వద్దనేది మీదంతా నట"

మెట్లపైన అడుగుల సవ్వడి

కిలకిల ధ్వనులు

ఈజీచైర్‌లో పడుకున్న అరుణ ఉలిక్కిపడి లేచికూచుంది

బెదిరే కళ్ళతో చుట్టూ చూసింది పాల వెన్నెల చిక్కగా కురుస్తూనేవుంది వాయువులు వీస్తూనే ఉన్నాయి

తను కల గన్నదా?—

పైకి చూసింది — చంద్రుడు, నక్షత్రాలు ఫక్కుమన్నాయి

పకపకలతో సావిత్రిబృందం పైకి వచ్చింది. పేరంటంనుంచి ఎత్తిపొడుపులతో—ఎగతాళులతో—"తలుపు తాళం వేసి లేకపోతేను, యిటు వచ్చాము—ఎందుకు వెళ్ళలేదో కనుక్కుపోదామని" అన్నారు

"తల నొప్పిగా ఉంటేను. " నసిగింది అరుణ.

"మీ ఆయనేరి?"

మందు, కాఫీ తెస్తానని బజారు కెళ్ళారు. వస్తుండాలి"

అంతా దిగి వెళ్ళిపోయారు

"రెంటికి చెడ్డ రేవడినయ్యాను" అనుకుంది అరుణ

ఈజీచెయిర్‌లో అరుణ మళ్ళీ వెనక్కు వాలింది బలవంతాన ఆలోచనలను బంధించివేసి తెర కట్టింది. మనసు శూన్యమయిపోయింది

క్షణాలు జారిపోతున్నాయి

బరువుగా కళ్ళు మూసుకుంది

పల్చటి తెరవెనుకనుండి కన్పిస్తున్నట్లు—తెర పైన ఒక ప్రక్కనుండి అస్పష్టమయిన ఒక ఆకారం కదిలివస్తోంది క్రమేణ మధ్యకు వచ్చి రూపు కట్టింది.

ఇష్టాయిష్టాలు

అక్కయ్య ...

మరో ప్రక్కనుండీ అలాగే—

బావ

పక్క కాలి క్రింది తాబేలులాగే—మనసు మెల్లగా జారిపోయింది గతంలోకి

—ఏప్రిల్ నెలలో ఒక శనివారం తనకు పరీక్షలు జరుగుతున్నాయి సోమవారంతో పరీక్షలాఖరు పరీక్షలన్నీ బాగా రాసింది ఇక ఈ పరీక్ష కూడా గట్టెక్కేస్తే—తనకు 'క్లాసు' తప్పదు నమ్మకంలో యీ రెండు రోజులు కష్టపడి చదవటానికి నిశ్చయించుకుంది

సాయంత్రం అయిదున్నరయింది డాబామీద ఒంటరిగా కూర్చుని తను చదువుకుంటోంది

"అరుణా "

తను బలవంతాన కళ్ళనూ, మనసునూ చదివే పుస్తకంలోనుంచి మరల్చి—తల పైకెత్తింది అక్కయ్య ప్రక్కనే నుంచుంది

"ఏమిటక్కయ్యా"

"ఇవ్వాళ సినిమాకు వెళ్దాం "

"నీకేమన్నా మతిపోయిందేమిటి?" పొడిగా నవ్వేసి ఎల్లుండితో నా పరీక్ష లాఖరు సోమవారం మంచి రోజుకో సినిమా చూడాలి ఏమే అక్కా "

"అదికాదే బంగారక్కా ఆ సినిమా యివ్వాళతో వెళ్ళిపోతోందిట ఎన్నాళ్ళనుంచో చూడాలను కుంటున్నాంకదా "

తనకూ విచారం కలిగింది ఈ విషమ పరిస్థితికి కాని, పరీక్షల నశ్రద్ధచేసి సినిమా చూస్తుందా?—ఏటికేడాది చదువు ఎంతో కష్టపడిన చదువు .

"పోనీలే అక్కా—నే నింకోసారి యెప్పుడయినా చూస్తానులే నువ్వెళ్ళిరా"

"నువ్వు లేకుండానా? రేపు ఆదివారమేగా .. రేపల్లా చదువుకోవచ్చు"

"చదువంటే చింతగింజలాటనుకున్నావా? నీకు తెలీదులే అక్కా నువ్వు వెళ్ళిరా"

"పోనీలే మహాలావు చదువు నీవే గనుక చదువుతున్నావ్ " అని మూతి తిప్పి వెళ్ళిపోయిం అక్కయ్య

"అక్కయ్యకు అనవసరంగా కోపం వచ్చింది" అనుకుని పుస్తకం మూసేసి అరుణ కూడా క్రిందికి వెళ్ళి "వస్తున్నానక్కా " అంది

"నీ సినిమా పిచ్చి నాకు తెలీదూ " అక్కయ్య హేళనగా నవ్వింది

తను లోలోపలనే అక్కయ్యనిచూసి నవ్వుకున్నది

ఇద్దరూ బయలుదేరి వాకిట్లోకి వచ్చారు

వాకిట్లో రిక్షా ఆగింది రిక్షాలోనుండి బావ దిగాడు

"ఓ నన్ను 'రిసీవ్' చేసుకోవడానికి అక్కాచెల్లెళ్ళు యిద్దరూ వచ్చారే "

"అందుక్కాదండీ బావగారూ మేం సినిమాకి వెళ్తున్నాం తమరు కూడా ఒక్క నిమిషంలో వెంచేయకలిగితే ఆగుతాం "

"సారీ .. నే నిప్పుడు రాలేను—మీరు వెళ్ళి రండి "

బావ లోపలికి వెళ్ళిపోయాడు

"అమ్మా—బావచ్చాడే" అని కేకేసి తను వాచీ చూసింది ఆరుంబావయింది అరున్నరకే సినిమా మొదలు తను రిక్షాయెక్కికూర్చుంది అక్కయ్య తటపటాయిస్తున్నది.

"అక్కయ్యా—త్వరగా వెళ్ళాలే "

"నువ్వు వెళ్ళవే"

తను ఆశ్చర్య పోయింది

"అదేమిటే అక్కయ్యా "

"ఆయన ఇవ్వాళల్లా ప్రయాణంచేసి అలిసిపోయి వచ్చారు స్నానం చేయాలి ఉదయమయినా భోజనం చేశారో లేదో త్వరగా భోజనం చేయాలి "

"ఎవరే—నువ్వా, బావా?"

"బావ అయితే మాత్రం"

స్నేహితులందరూ ఒక చోట గుమిగూడి మాట్లాడు కుంటున్నారు.

1 వ స్నేహితుడు:- తగ్గరా తగ్గు! డబ్బా డొక్కులా తెగ వాగు తున్నావ్. యిక్కడ కట్టెలు లేవు, జాగ్రత్త సుమా?

2. వ. స్నేహితుడు :-ఎందుకురా కట్టెలు?

1. వ స్నేహితుడు:- గాడిదలా స్తే తగిలెయ్యటానికి...

2. వ. స్నేహితుడు:- రావలసిన గాడిదలన్నీ వచ్చి ముందే కూర్చున్నాయిగా, యింకేం గాడిదలొస్తాయి.

గాదంశెట్టి వెంకట సాంబశివరావు
(ఖర్గపూర్)

"నువ్వు రేకపోతే బావను వస్తువడుకోబెట్టరుగాని నువ్వు త్వరగా ఎక్కు" తను రిక్షాదిగి అక్కయ్య చెయ్యి పట్టుకుంది

"నీకు తెలీదులేవే—నువ్వు వెళ్ళిరా" అక్కయ్య చేతిని విడిపించుకుని లోపలికి వెళ్ళిపోయింది

తనకీసారి ఆశ్చర్యంకంటె ఎక్కువ కోపం వచ్చింది

తన చదువు చెడగొట్టంది. పైగా తన్ను ఒంటరిగా వెళ్ళిపొమ్మంటుంది కోపంతో రిక్షావాడితో "అశోకాకు తీసుకుపో" అంది

సినిమా చూస్తున్నంతసేపూ అక్కయ్య మనస్తత్వం గురించే ఆలోచించింది తను అక్కయ్య కాపరానికి వెళ్ళిన తర్వాత రావడం అదే మొదలు తామందరూ ఎదురు చూస్తున్నారు నాన్న వెళ్ళారు తీసుకురావడానికి అక్కయ్య బండి దిగింది.

అక్కయ్యనుచూసి మొదటిసారి ఆశ్చర్యపోయింది తను అక్కయ్య నిండు కనకాంబరం రంగు కాశ్మీర్ సిల్కుచీరె కట్టుకుంది

"అదేమిటేవ్? అక్కయ్యా—యీ రంగు నువ్వెప్పుడూ కట్టవ్‌గా "

"మీ బావగారికి యిదంటే యెంతో యిష్టం"

"సన్యాసుల మార్కు అనేదానివిగా "

"నేను యిది కట్టుకుంటే—అచ్చు కణ్వాశ్రమంలోని శకుంతలాగా ఉంటానుట"

"బలేబలే—తను ఇక దుష్యంతుడన్నమాట .. బావనిరానీ కనుక్కుంటా"

"పోవే నీ మాటలూ నువ్వూ "

"ఇక దాన్ని లోపలికి రానిస్తావా యేమే" అమ్మ కోప్పడింది

ఇంటర్వెల్ అయింది లైట్లు వెలిగాయి సోడాల కీచు ధ్వనులతో కాఫీ, టీ కేకలతో హాలు నిండిపోయింది

కథ ఏం జరిగింది?—

ఏమో

తను ఎందుకు వచ్చింది?

మనసంతా యేవేవో ఆలోచనలు తన మనసులో మరో సినిమా తన మనసులో సినిమా చూడటానికి తను యింత దూరం రావాలా? ఇంతలో లైట్లు ఆరిపోయినయ్ హాలు నిశ్శబ్దమయింది తను మనసును అదుపులో పెట్టుకుని మిగతా చిత్రం అయినా సరిగా చూడాలనుకుని అయిదు నిముషాల్లోనే ఓడిపోయింది

తన మనసులో కట్టుకున్న తెరపై యీసారి అక్కయ్య బావలకు బదులుగా సుగుణ నిలబడింది

తమ కాలేజీ వాళ్ళందరూ మహాబలిపురం ఎక్స్‌కర్షన్‌కు బయలుదేరారు దారిలో మద్రాసులో ఒక రోజుఆగి చూడదగ్గవన్నీ చూశారు ఆ సాయంకాలం మెరినాబీచికి వెళ్ళారు ఆకాశంలో నక్షత్రాల్లాగ ఎక్కడ కక్కడ ఒక జంట మిగతా ప్రపంచాన్నంతటినీ మరిచిపోయి కబుర్లతో, నవ్వులతో లవమగ్నమయి ఉన్నది సముద్రపు అలల హోరు వాళ్ళకు నేపధ్య సంగీతంలాగ ఉంది

తామందరూ కాంటీన్‌కు దారితీశారు

తాము లోపలికి వెళ్ళుతుంటే ఒక పరిచయమయిన కంఠం వినిపించింది

"హల్లో మిస్ అరుణా "

తనుచుట్టూ చూసింది తెలిసిన వాళ్లెవ్వరూ లేరు

తను ముందుకు అడుగువేసింది

"నిన్నే అరుణా—"

తన భుజంపై చేయి పడ్డది తను వెనక్కు తిరిగింది

... నాగరిక—హైహీల్డుషూస్ రెండు జడలు షిఫాన్ శారీ మోచేతులు దిగిన స్క్వేర్ నెక్ వెల్వెట్ చోళీ చెక్కిళ్ళకు రోజా పౌడరూ . లిప్‌స్టిక్ . చేతిలో అతి నాజూకుగా అల్లబడిన వేనిటీబాగ్ సెంట్ గుబాళింపు పైగా కళ్ళకు జోడు . తను యెవరో పోల్చుకోలేక నిశ్చేష్ట అయింది

"నేను అరుణా" కళ్ళద్దాలు తీసింది

"మీరా " ఆశ్చర్యపోయింది సుగుణ! అక్క

య్య క్లాస్‌మేట్ ఎంత తేడా! అప్పుడు ఎంతో నిరాడంబరంగా ఉండేది నేత చీరెలు తప్ప కట్టుకునేది కాదు ఒక్క జడ తప్ప వేసుకునేదికాదు అలంకారంలో ఏమాత్రం అతిశయం, ఆడంబరం కనుపించినా అందరినీ అసహ్యించుకునేది

"చాలా మారిపోయినాను కదూ అది సరేకాని వీళ్ళంతా ఎవరు? ఎక్కడనుండి? ఎక్కడకు?"

ఆశ్చర్యపోతూ సుగుణను తదేకంగా చూస్తూ— అన్నిటికి సమాధానాలు చెప్పిందితను

"అఁ—మర్చిపోయాను వీరు మావారు—పేరు అంటూ చిరు నగవుతో ప్రక్కకు చూసింది

గాబర్డీన్ ఫుల్‌సూటులో, నోట్లో పైప్‌తో ఖరీదయిన చేతికర్రను అతి విలాసంగా ఆడిస్తూ ఒకాయన

"అదే వద్దనేది . పేరు చెప్పటానికేముంది?" వయ్యారంగా ఒక్కసారి పొగ వదిలి అన్నారు "శేఖర్ పూర్తిగా చెప్పాలంటే రాజశేఖర్ "

తను నమస్కారం చేసింది

అతడదోరకంగా తలవంచాడు

"ఈమె అరుణ—నా బెస్ట్‌ఫ్రెండ్ లక్ష్మి— మీకు చాలాసార్లు చెప్పాను "

"యస్ యస్ "

"ఆమె సిస్టర్"

"హో ఐ సీ "

నా చేతినందుకుంటూ "నువ్వు రాత్రికి మాయింటికి రావాలి" సుగుణ ఆహ్వానించింది

"తప్పకుండా రావాలి" శేఖర్ బలపరిచారు

"ఇవ్వాళకాదు తిరిగి వచ్చేటప్పుడు తప్పక వస్తాను "సుగుణ అడ్రస్ ఇచ్చింది

తను మాటప్రకారం రిటరన్‌లో సుగుణ యింట్లో దిగింది ఆరాత్రి శేఖరంగారు లేరు కాంపుకు వెళ్ళారు. కావలసినంత స్వేచ్ఛ భోజనాలుచేసి కబుర్లలోకి దిగారు అన్నీ అయిపోయిన తర్వాత తను అడిగింది

"మీ రిలా మారిపోతారని నేను కలలో కూడా అనుకోలేదు"

"నేను మాత్రం అనుకున్నానా? ఆడవాళ్ళు పెళ్ళి కాగానే పరాధీనలయిపోతారు వారి అభిరుచులకు, అభీష్టాలకు అనుగుణంగా మారిపోక తప్పదు ఒకవేళ నాబోటిది మొదట్లో కాకపోయినా బలవంతాన అయినా మార్చబడుతుంది లేకపోతే కుటుంబంలో శాంతి ఉండదు చీటికీ మాటికీ భేదాభిప్రాయాలతో సంసారం నరకతుల్యమైపోతుంది—అయినా నీకు యిప్పటినుండీ ఎందుకులే పెళ్ళయితే అదే తె ంది " పొడి పొడిగా నవ్వింది సుగుణ. ఆ న్వ్వలో ఆనాడు తన కెంతో అనుభవమూ బాధా స్ఫురించాయి

సినిమా వదిలేశారు

సినిమా చూడలేదని తనకెందుకో బాధ కలుగలేదు వచ్చి రిక్షాలో కూచుంది ఇంటి కొచ్చింది అక్కయ్య సినిమాకు రానందుకు విచారపడుతూ ఉంటుంది వోదార్చాలి అనుకుంది

కాని, తమాషా! అక్కయ్య నవ్వు తనకు వాకిట్లోనే విన్పించింది తనకు వళ్ళు మండింది

అక్కయ్య మనస్తత్వం తనకు విచిత్రంగా తోచింది.

పెద్దగాలి వీచింది. కొబ్బరి మట్టలు డాబా పిట్టగోడకు కొట్టుకుని ఆలోచనలకు అంతరాయం కలిగించాయి ఆలోచనలు చెదిరిపోయినయ్. సుగుణ, అక్కయ్య మాటలు తన చెవులో గింగురుమంటు న్నాయి

మనసంతా కల్లోలమయిపోయింది

అక్కయ్య తనంత తానుగా బావకు అనుగుణంగా మారిపోయింది

సుగుణ బలవంతంగా శేఖరంకు అనుకూలంగా మలచబడింది

అక్కయ్య ఒక తరగతి సుగుణ మరొక తరగతి

తను యే తరగతికి చెందుతుంది?

తనకు నాటకాలంటే అయిష్టం కాని చంద్రం అభీష్టాన్ని కాదనలేక యిష్టపడ్డది—తీరా చంద్రం వచ్చి నున్నా చుట్టాడు— తనకేమీ కష్టం కలుగలేదు కారణం—? తనతో కబుర్లు చెప్తూ తన సన్నిధిలోనే ఉన్నాడు కనుక

చివరకు చంద్రం కబుర్లనూ కాదని . తన్ను నిర్లక్ష్యంచేసి వెళ్ళిపోతే—తన మనసు సంక్షుభిత సముద్రమయిపోయింది గుండెలలో 'అగ్ని పర్వతాలు' ప్రబద్దలయినయ్! తనలో యిన్ని ఆలోచనలు బయలుదేరినయ్

అంటే చంద్రం అభిరుచులకు అనుగుణంగా తన అభిరుచులనూ మార్చుకోగలదు కాని తనను అలక్ష్యం చేస్తే మాత్రం—తను సహించలేదు

తనావ్యథను భరించనూలేదు

తనావ్యథానలంలో దగ్ధమైపోనూవచ్చు .

ఆ ప్రహారానికి తన మనసు తాడితభుజంగమవ్వనూ వచ్చు

"అరుణా !" మెట్లమీదినుండే చంద్రం పిలుపు

అరుణ పలుకలేదు

"అరుణా " తన దగ్గరకు వచ్చాడు.

తలెత్తింది

"నువ్వు భోజనం చేశావా?"

"మీరు రాకుండానా?"

"అదే నీ చాదస్తం పోనీలే దారిలో హోటల్లో టిఫిన్ తీసుకుందాం నువ్వు త్వరగా బయలుదేరాలి "

అర్థంకాక చంద్రంవంక పిచ్చిగా చూస్తోంది. ఆ కళ్ళు ఆ చింపిరిజుట్టు తనను అపహాస్యం చేస్తున్నాయ్

"సినిమాకి వెళ్దాం రెండో ఆటకు రెండు టిక్కెట్లు రిజర్వ్ చేయించాను "

అరుణలో చలనంలేదు

"ఆలస్యంచేస్తే అందుకోలేం త్వరగా రావాలి—లే" చేయిపట్టుకు లేపాడు

అరుణ లేచి నుంచుంది

చంద్రం ముందుకు సాగాడు.

అరుణా వెనకాలే నడిచింది

క్రిందికిదిగి అరుణ తాళం వేసింది.

చంద్రం రిక్షా పిలిచి యెక్కి ఒక ప్రక్కకు జరిగాడు మిగిలిన ఖాళీలో అరుణ యెక్కి కూర్చుంది

రిక్షా ముందుకు సాగింది ★



"అతనికి చీకటిగా ఉండేమోనని "

చిత్రకారుడు జి. సాయి కృష్ణారావు (గుంటూరు)